## క్లుప్తంగా

### పరీక్ష సామగ్రి పంపిణీ



విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న దృశ్యం

**మందస:** మండలంలోని వీరగున్నమ్మపురంలో ఉన్న కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు శనివారం పరీక్ష సామాగ్రి అందజేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ సాప రామారావు ఆర్థిక సాయంతో వైస్ చైర్మన్ టి.మహేశ్వరి, వీరగున్నమ్మపురం సర్పంచ్ కర్రి గోపాలకృష్ణ తదితరులు పంపిణీ చేశారు. విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి, ఉపాధ్యాయులు కె.భారతి, పి.భవాని, ఐ.లలిత, ఆర్.ఉమ, ఎం.ఇంద్రావతి, ఎన్.జోత్స్నదేవి, ఎస్.మీన, డి.ఢిల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### కేన్సర్ బాధితుడికి ఆపన్నహస్తం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కవిటి:** మండలంలోని కుసుంపురం గ్రామానికి చెందిన మాతృమూర్తి యూత్ కవిటి చింతామణి కాలనీకి చెందిన మూలి శంకరరావు అనే కేన్సర్ బాధితుడికి ఆపన్న హస్తం అందించారు. బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం కవిటికి చెందిన నెయ్యిల కృష్ణారావుతో కలిసి రూ.5000 నగదును శనివారం అందజేశారు. వారికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### హరినామ సంకీర్తన



హరినామ సంకీర్తనలో పాల్గొన్న భక్తులు

**మందస:** మండలంలోని శ్రీనివాసపురంలో శ్రీరామనవమి వేడుకలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శనివారం హరినామ సంకీర్తన, మహా అన్నప్రసాద సేవనం జరిగాయి. కార్యక్రమంలో మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు, రామచంద్ర మహంతి, గౌరహరి మహంతి, గౌరంగో మహంతి, నవీన్ చౌదరి, కామన్న మహంతి తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి



ఎమ్మెల్సీ దువ్వాడతో ఈవో రాధాకృష్ణ

**కోటబొమ్మాళి:** స్థానిక కొత్తమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి సహకారమందించాలని ఈవో వాకచర్ల రాధాకృష్ణ కోరారు. ఈ మేరకు అక్కయ్యవలసలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్ సుంకరి జనార్దన, గెడ్డవలస నాగు తదితరులు పాల్గొన్నారు.

### అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న సత్యనారాయణ

**నందిగాం:** ప్రథమ చికిత్సపై విద్యార్థులకు అవగాహన అవసరమని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో–ఆర్డినేటర్ కె.సత్యనారాయణ అన్నారు. మండలంలోని లఖిదాసుపురం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రథమ చికిత్సపై హెచ్‌ఎం చిలుకు కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలోని 20 మంది విద్యార్థులతో జూనియర్ రెడ్‌క్రాస్ బృందం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు రెడ్‌క్రాస్ సొసైటీ సహాయకులు పాల్గొన్నారు.

### 'నిర్ణయం వెనక్కి తీసుకోవాలి'

**టెక్కలి రూరల్:** రాష్ట్ర ప్రభుత్వం బోయ, వాల్మీకి, బెంతొరియాలను ఎస్టీల్లో చేర్చాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి బందపల్లి రవి కోరారు. మండలంలోని మేఘవరం పంచాయతీ జక్కరపేట గ్రామంలో గిరిజన సంఘ సమావేశం శనివారం నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయం వలన నిజమైన ఎస్టీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సమావేశంలో గ్రామంలోని గిరిజనులు పాల్గొన్నారు.

### ఆసరా సంబరాలు నేడు

**కాశీబుగ్గ:** స్థానిక సంత మైదానంలో వైఎస్సార్ విగ్రహంఎదురుగా పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 31 వార్డులకు సంబంధించిన వైఎస్సార్ ఆసరా సంబరాలు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ టి.రాజగోపాలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# ఈ ప్రభుత్వంలో మహిళలే మహారాణులు



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంత్రి సీదిరి తదితరులు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- ఘనంగా ఆసరా సంబరాలు

**పలాస:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళలే మహారాణులని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో వైఎస్సార్ ఆసరా సంబరాలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో గత నాలుగేళ్లలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. రోడ్ల నిర్మాణాలతో పాటు అతి ముఖ్యమైన ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం ఆస్పత్రి, డయాలసిస్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు. కాశీబుగ్గ రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులు, కాశీబుగ్గ కేటీ రోడ్డు విస్తరణ, ఉద్దానం ప్రజల కోసం మంచినీటి పథకం పనులు జరుగుతున్నాయన్నారు. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు అన్ని మండలాల్లోనూ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా తీర్చిదిద్దామని తెలియజేశారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్‌ను పూర్తిచేసి, ఆ ప్రాజెక్టుకు అప్పయ్యదొర పేరును పెడతామని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ ఉంగ ప్రవీణ మాట్లాడుతూ.. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో గౌతు శిరీషా తనపై పోటీచేసి గెలవాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, ఉంగ సాయికృష్ణ, మండల సచివాలయ కన్వీనర్ దువ్వాడ రవి, ఎంపీడీవో రమేష్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు, గొర్లె వేణు, జెడ్పీటీసీ మచ్చ రత్నాలు, తలగాన శ్రీరాములు, సైని దేశయ్య, తామాడ మదన్, కొర్ల శిరీష, పిట్ట షణ్ముఖరావు, మచ్చ ధనరాజు, ఏపీఎం బి.మల్లేశ్వరరావు, సీఏ కె.మోహనరావు, ఎం.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

**మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి**

**వజ్రపుకొత్తూరు:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తోందని మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. వజ్రపుకొత్తూరులో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 1,638 మహిళా సంఘాలకు రూ.12,81,32,025ల నిధులు మంజూరైనట్లు తెలియజేశారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు పుక్కళ్ల గురయ్య నాయుడు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షుడు మద్దిల హరినారాయణ, మందస ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో సీహెచ్ ఈశ్వరమ్మ, తహసీల్దార్ బి.అప్పలస్వామి, ఏపీఎం జాంభవతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, నర్తు ప్రేమ్‌కుమార్, దున్న బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి



మాట్లాడుతున్న పిరియా సాయిరాజ్, నర్తు రామారావు

- పిరియా సాయిరాజ్
- ఇచ్ఛాపురంలో 'జగనన్నే మా భవిష్యత్'

**ఇచ్ఛాపురం:** ఇటీవల నియామకమైన గృహ సారథులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ సూచించారు. పట్టణంలోని వైఎస్సార్ కల్యాణ మండపంలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, నాలుగు మండలాలకు చెందిన గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లతో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం శనివారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు గత ప్రభుత్వాలు ఏవిధంగా అందజేసేవి, ప్రస్తుతం ఎలా అందుతున్నాయో ప్రజలకు తెలియజేయాలన్నారు. గృహ సారథులే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు అన్నారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులు, జేఏసీ కన్వీనర్లు సమష్టిగా పనిచేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గృహ సారథులకు శిక్షకుడు శరత్‌చంద్ర ఆధ్వర్యంలో శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీలు బోర పుష్ప, నిమ్మన దాస్, పైల దేవదాస్, జెడ్పీటీసీలు ఉప్పాడ నారాయణమ్మ, తడక యశోద, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఏఎంసీ చైర్మన్లు ఎస్.బాబూరావు, బి.మోహన్‌రావు, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, జేఏసీ కన్వీనర్ సాలిన ఢిల్లి, వైఎస్సార్‌సీపీ నేతలు కడియాల ప్రకాశ్, తడక జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం చేయండి



దిమ్మడిజోలలో కిట్లు అందజేస్తున్న దృశ్యం

**నందిగాం:** మండలంలో ఈనెల 7వ తేదీ నుంచి 14 వరకు నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జద్యాడ జయరాం కోరారు. ఈ మేరకు మండలంలో ప్రతి సచివాలయం పరిధిలోని కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశాలు శనివారం నిర్వహించారు. పెద్ద తామరాపల్లి, రథజన బొడ్డపాడు, నౌగాం, కల్లాడ, దిమ్మడిజోల, హర్షబడ, బెజ్జిపల్లి సచివాలయాల పరిధిలో అవగాహన కల్పించారు. అనంతరం గృహ సారథులకు పార్టీ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో తమిరె ఫాల్గుణరావు, రేగల కూర్మారావు, సైలాడ లావన్న, తమిరె షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

## పక్కాగా పది పరీక్షలు

**ఇచ్ఛాపురం రూరల్:** మండలంలో సోమవారం నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి కురమాన అప్పారావు స్పష్టం చేశారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలను నిర్వహించే ఇన్విజిలేటర్లతో సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 8.45 నుంచి 9.30 వరకు మాత్రమే అభ్యర్థులను పరీక్ష హాల్‌కు అనుమతించాలని సూచించారు. మండలంలో 1,452 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని, వారికి గవర్నమెంట్ హైస్కూల్, మున్సిపాలిటీ బాలికల ఉన్నత పాఠశాల, స్వర్ణభారతి హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, సత్యసాయి హైస్కూల్, ఈదుపురం ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు కేటాయించినట్లు వెల్లడించారు.

# కమనీయం.. రాములోరి కల్యాణం



కవిటి: రాజపురంలో రాములోరిని దర్శించుకుంటున్న పిరియా విజయ

**కవిటి:** మండలంలోని ఆర్.భైరిపురం రామాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శనివారం సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఎం.అప్పలస్వామి, రాజేష్‌స్వామి, అంగధరావు స్వాముల పర్యవేక్షణలో భద్రాచలం ఆలయ సాంప్రదాయంలో సీతారాములకు కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. బొరివంక హాస్టల్ వీధి, జగతి పూడివీధి, కవిటి రఘునాథస్వామి ఆలయం, కొత్తవరకలోనూ శ్రీరామనవమి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. చండిపురంలో శ్రీరామనవమి ఉత్సవాలు పట్టాభిషేకంతో ముగిశాయి. కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే రాజపురం సీతారామాలయంలో జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కంచిలి:** మండలంలో గోకర్ణపురం గ్రామంలోని రామాలయం ఆవరణలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అలాగే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.



కోటబొమ్మాళి: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

**కోటబొమ్మాళి:** మండలంలోని గంగరాంలో సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, సర్పంచ్ పేడాడ జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## 'హక్కులను పరిరక్షించాలి'



సమావేశమైన భవన నిర్మాణ కార్మికులు

**కాశీబుగ్గ:** భవన నిర్మాణ కార్మికుల హక్కులను పరిరక్షించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు మద్దిల రామారావు అన్నారు. శనివారం పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కోసంగిపురం వంతెన వద్ద నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘ నాయకులు పిన్నింటి నాగేశ్వరరెడ్డి, అఖిలేష్ యాదవ్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు ఆహ్వానం



నాగరాణి

**ఇచ్ఛాపురం రూరల్:** మిషన్ వాత్సల్య పథకం (ఐసీపీఎస్)లో భాగంగా బాలల సంరక్షణ విభాగం ద్వారా స్పాన్సర్ షిప్ కార్యక్రమం అమలు చేసేందుకు అర్హులైన చిన్నారుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని సీడీపీవో పురాణం నాగరాణి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలుపరిచే ఈ కార్యక్రమానికి నిరుపేద, నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాల సంరక్షణ, ఆదరణ అవసరమైన పిల్లలు, వితంతువు, విడాకులు తీసుకున్న తల్లి పిల్లలు, తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న తల్లిదండ్రుల పిల్లలు, పిల్లల్ని పెంచలేని స్థితిలో ఉండే తల్లిదండ్రుల పిల్లలు అర్హులని పేర్కొన్నారు. స్పాన్సర్ షిప్ ద్వారా పిల్లలకు విద్య అందించడమే లక్ష్యమన్నారు. అర్హత కలిగిన పిల్లలకు నెలకు రూ.4 వేలు చొప్పున 7 నెలలు మొత్తాన్ని పిల్లలు లేదా వారి తల్లిదండ్రుల యొక్క బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. అర్హులను గుర్తించి వారి దరఖాస్తులను ఈనెల 5వ తేదీలోపు జిల్లా పీడీ కార్యాలయానికి అందజేయాలని కోరారు.

## నేడు టాలెంట్ టెస్ట్

**కంచిలి:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో అపోటా ఆధ్వర్యంలో (ఆంధ్ర ప్రదేశ్ ఒడియా టీచర్స్ అసోసియేషన్) 5వ తగరతి ఒడియా మీడియం విద్యార్థులకు ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సంఘం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిషోర్ ఖడంగా, చైతన్య బిసాయిలు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. అవకాశాన్ని ఒడియా విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.

## పారదర్శకంగా సమగ్ర సర్వే

**ఇచ్ఛాపురం రూరల్:** మండలంలో పారదర్శకంగా సమగ్ర భూసర్వే జరుగుతోందని టెక్కలి ఆర్డీవో టి.సీతారామ్మూర్తి అన్నారు. ఈదుపురంలో జరుగుతున్న సర్వేను శనివారం ఆయన పరిశీలించారు. మండలంలో ఇప్పటికే 13 గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, ఎన్నో ఏళ్లుగా సమస్యాత్మకంగా ఉన్నటువంటి భూ సరిహద్దు తగాదాలకు చెక్ పడనుందని పేర్కొన్నారు. సర్వే అధికారులకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీహరిరావు, మండల సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్వో సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ నర్తుకు శుభాకాంక్షలు

**కవిటి:** ఎమ్మెల్సీ నర్తు రామారావును కొత్తపుట్టుగలోని ఆయన నివాసంలో ఇచ్ఛాపురం సబ్ డివిజన్ పంచాయతీరాజ్ డీఈఈ ఎస్.శ్రీరాములు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు డీఈఈ ఎస్.శ్రీరాములు, కవిటి పీఆర్ ఇంజినీర్ పి.ప్రవీణ్, ఇచ్ఛాపురం పీఆర్ ఇంజినీర్ భగీరథి దొళాయి, కంచిలి పీఆర్ ఇంజినీర్ బి.సాగర్ తదితరులు ఉన్నారు.

# నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తదితరులు

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- అక్కయ్యవలసలో గడప గడపకూ మన ప్రభుత్వం

**కోటబొమ్మాళి:** వైఎస్సార్‌సీపీ హయాంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తెలియజేశారు. మండలంలోని కొత్తపేట–1 సచివాలయం పరిధి అక్కయ్యవలసలో టెక్కలి జెడ్పీటీసీ దువ్వాడ వాణితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.

స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బగాది సతీష్, వీఆర్వో కూర్మారావు, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్‌రాజు, సర్పంచ్‌లు సుంకరి సుకన్య, నూక సత్యరాజ్, గొండు చాందిని, ఎస్ జనార్ధన, మెండ తవిటయ్య, బమ్మిడి శ్రీను, ఎస్.నారాయణరావు, ఎంపీటీసీ డి.రామకృష్ణ, బొడ్డు అప్పన్న, బి.చెంచు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ప్రచార కిట్లు అందజేస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్

**టెక్కలి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జేసీఎస్ ఇన్‌చార్జి శిగిలిపల్లి మోహన్ అన్నారు. మండలంలోని రావివలస, పాతనౌపడ, తలగాం తదితర గ్రామ సచివాలయాల్లో గృహ సారథులు, గ్రామ వలంటీర్లతో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఒక్కో కుటుంబానికి అందజేసిన సంక్షేమ పథకాలను ఆయా కుటుంబాలకు పూర్తిస్థాయిలో వివరించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం గృహ సారథులకు ప్రచార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు పి.రమేష్, ఎం.కిషోర్, సర్పంచ్ ఎస్.బాలకృష్ణ, ఎంపీటీసీ ఎస్.అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శాఖల సమన్వయంతోనే అభివృద్ధి

- ఆర్డీవో తమరాల సీతారామ్మూర్తి



సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీవో సీతారామ్మూర్తి

**ఇచ్ఛాపురం రూరల్:** పరిపాలన పరంగా అన్ని శాఖల సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమని పలాస ఆర్డీవో తమరాల సీతారామ్మూర్తి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ఆయా శాఖలకు సంబంధించి సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే గ్రామ సచివాలయాల ద్వారా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, మండల స్థాయిలోని అధికారులు సచివాలయాలను తనిఖీ చేస్తూ తమ శాఖలకు సంబంధించిన పథకాలు, అభివృద్ధిపై సిబ్బందితో చర్చిస్తూ ఉండాలని సూచించారు. పాఠశాలల్లో నాడు–నేడు, జగనన్న గోరుముద్ద, రాగిజావ పథకాలు పక్కాగా అమలు పరిచే బాధ్యత విద్యాశాఖపై ఉందన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తవ్వాలని, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనలో అలసత్వం ప్రదర్శించవద్దని హెచ్చరించారు. వేసవి కాలం నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించాలని సూచించారు. సమావేశంలో మున్సిపాలిటీ కమిషనర్ ఎస్.రమేష్, వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి, ఎన్నికల తహసీల్దార్ శ్రీహరి, మండల ఇంజినీరింగ్ అధికారి భగీరథ దొళాయి, హౌసింగ్ డీఈ రామకృష్ణ, ఈవోపీఆర్డీ బి.రాజేశ్వరరావు, వెలుగు ఏపీఎం ప్రసాదరావు, ఉపాధి ఏపీవో పి.శ్రీనివాసరావు, ఎమ్మార్సీ సుగ్గు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తంగా..

### ఘనంగా ఉత్కళ్ దివస్



మందస: ఒడియా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న దృశ్యం

**మందస:** పట్టణంలోని ఒడియా యంగ్ మెన్స్ ఆధ్వర్యంలో ఒడిశా రాష్ట్ర అవతరణ దినోత్సవం(ఉత్కళ్ దివాస్) వేడుకలు లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ పాణిగ్రాహి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఒడియా భాష మాట్లాడుతున్న వారంతా సమష్టిగా భాష, సంస్కృతిని కాపాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఒడియా భాషను కాపాడడానికి సహాయ, సహకారాలు అందివ్వాలని కోరారు. కార్యక్రమంలో అశోక్‌కుమార్ మహాపాత్రో బృందం, మందస లైబ్రరీ కార్యవర్గ సభ్యులు, ఒడియా భాషాభిమానులు పాల్గొన్నారు.

**ఇచ్ఛాపురం:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఒడియా విభాగం ఆధ్వర్యంలో ఉత్కళ్ దివాస్‌ను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఒడిశాలోని గంజాం జిల్లా బరంపురం బహుప్రయోజనాల సమాజ మంగళం, సంస్కృతి కేంద్రం అధ్యక్షుడు డా.శంకర్‌సనపాత్రో, కార్యదర్శి మహ్మద్ అస్లాం మాట్లాడుతూ ఒడియా పుట్టుక, దాని గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రబీన్‌కుమార్ పాడీ, వైస్ ప్రిన్సిపాల్ డా.సుశాంత్‌జెన్నా, సిబ్బంది పి.రామకృష్ణ, ఒడియా అధ్యాపకులు రాజేంద్రకుమార్ త్రిపాఠి, డా.మీరా భాయి పండా, ఇస్మాయిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

**కాశీబుగ్గ:** పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి 30వ వార్డు ఉదయపురం గ్రామానికి చెందిన దట్టి వెంకన్న ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనకు వార్డు కౌన్సిలర్ డొక్కరి తులసీ, నాయకులు డొక్కరి శంకరరావులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ, ఉదయపురం గ్రామానికి చెందిన యాదవులు పాల్గొన్నారు.

### పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఇచ్ఛాపురం రూరల్:** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సీడీపీవో పి.నాగరాణి అన్నారు. పోషణ పక్వాడా కార్యక్రమంలో భాగంగా మండలంలోని ధర్మపురం సెక్టారులో ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. చిరుధాన్యాలు వలన కలిగే లాభాలను లబ్ధిదారులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో వై.లావణ్య, పంచాయతీ కార్యదర్శి పూడి స్వప్న, కార్యకర్తలు శారద, రోజారాణి, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

### సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలి

**టెక్కలి:** ప్రభుత్వ ఉద్దేశం మేరకు అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేయాలని ఎంపీపీ అట్ల సరోజనమ్మ సూచించారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలో శనివారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గొండేల సుజాత, ఐసీడీఎస్ పీవో శోభారాణి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, నాయకుడు డి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### రహదారి సమస్య పరిష్కరించాలి



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సీతారామ్మూర్తి తదితరులు

**సోంపేట:** పట్టణంలోని మొగిలి కొత్తూరు నుంచి ఆదర్శ పాఠశాల మీదుగా సోంపేట ప్రధాన రహదారికి అనుసంధానం చేస్తూ ప్రత్యేక రహదారికి స్థల సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ నిమ్మన దాస్ కోరారు. ఈ మేరకు సమస్యను ఆర్డీవో సీతారామ్మూర్తికి తెలియజేశారు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదర్శ పాఠశాల వద్దకు చేరుకుని స్థలాన్ని శనివారం పరిశీలించారు. రెవెన్యూ సిబ్బందితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్డీవో హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మ, ఉపాధ్యాయుడు నగిరి శరత్, ఈవో వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పీడీఎస్ సరుకులు పంపిణీ



సరుకులు పంపిణీ చేస్తున్న వీఆర్వో కృష్ణారావు

**కంచిలి:** ఎండీయూ ఆపరేటర్ల సమ్మె నేపథ్యంలో మండలంలోని ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో వీఆర్వోలతో పీడీఎస్ సరుకుల పంపిణీని శనివారం నుంచి చేపట్టారు. తహసీల్దార్ ఎస్.హైమావతి పర్యవేక్షించారు. కార్డుదారులంతా సరుకులు తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.